మంత్రి కేటీఆర్‌కు మొక్కలు, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మేయర్ యాదగిరి సునీల్‌రావు-అపర్ణ దంపతులు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్, రాష్ట్రటూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ స్వరూపారాణీహరిశంకర్, కార్పొరేటర్ సుధగోని మాధవీకృష్ణాగౌడ్, తదితరులు

యువ సారథికి అపూర్వ స్వాగతం

- మంత్రి కేటీఆర్‌కు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన మంత్రి గంగుల, మేయర్ సునీల్‌రావు, రవీందర్‌సింగ్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు
- భారీ వాహనాల ర్యాలీతో హెలిప్యాడ్ నుంచి సభ వేదికకు చేరుకున్న అమాత్యుడు

హెలిప్యాడ్ నుంచి తరలి వస్తున్న మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్, నాయకులు

కొత్తపల్లి, అక్టోబర్ 18: జిల్లా కేంద్రంలోని రాంనగర్ మైదానంలో బుధవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్‌కు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు మంత్రి కేటీఆర్ ఉదయం 11.30 గంటలకు చేరుకున్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మేయర్ యాదగిరి సునీల్ రావు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్, ఇతర నాయకులు హెలిప్యాడ్‌కు చేరుకొని కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. మంత్రి కేటీఆర్‌తో పాటు గంగుల కమలాకర్ ఓపెన్ టాప్ జీపులో హెలిప్యాడ్ నుంచి భారీ వాహన ర్యాలీతో రాంనగర్‌లోని సభ వేదికకు చేరుకున్నారు. ర్యాలీలో సుమారు 5 వేల మంది కార్యకర్తలు, అభిమానులు ప్రాంతీయ క్రీడా పాఠశాల నుంచి బైపాస్ రోడ్డు మీదుగా జై జై కేటీఆర్... జై జై గంగుల అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. సభా ప్రాంగణానికి వాహన శ్రేణి చేరుకునేందుకు సుమారు గంటకు పైగా సమయం పట్టింది. కేటీఆర్‌కు స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, భానుప్రసాద్‌రావు, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్లు తదితరులున్నారు.

గంగుల హరిహరన్, ప్రదీప్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 18: ప్రజా ఆశీర్వాద సభకు జీకే యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగుల ప్రదీప్, యువ నాయకుడు గంగుల హరిహరన్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువత తరలివెళ్లి, మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ప్రతి వార్డు నుంచి వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై యువకులు తెలంగాణచౌక్‌కు చేరుకుని, అక్కడిన ఉంచి హెలిప్యాడ్ మైదానానికి వెళ్లారు. మంత్రి కేటీఆర్ వచ్చిన తర్వాత పెద్ద సంఖ్యలో యువత అంతా సభా స్థలం వరకు ద్విచక్ర వాహనాలపై ఆయనకు స్వాగతం పలుకుతూ ర్యాలీగా తరలివచ్చారు.

హెలికాప్టర్ దిగి వస్తున్న మంత్రి కేటీఆర్

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 18: ప్రజా ఆశీర్వాద సభకు కరీంనగర్ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు వాహనాలు ఏర్పాటు చేయగా వెళ్లారు.

ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తరలివస్తున్న గంగుల ప్రదీప్, యువకులు

రాంనగర్‌లో మహిళలతో కలిసి సభకు తరలివస్తున్న డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి

సభా వేదికపై మంత్రి కేటీఆర్‌కు బొట్టు పెడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ

వేదికపై పాట పాడుతున్న గాయని మధుప్రియ

బీఆర్ఎస్ నాయకుడు దుబ్బాక రమేశ్ కుటుంబ సభ్యులతో మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్

కేటీఆర్‌కు చేపల బుట్టి, చేపలను బహూకరిస్తున్న ఏఎంసీ చైర్మన్ మధు, బీఆర్ఎస్ నాయకుడు రవీందర్

కరీంనగర్‌రూరల్: గుంటూర్‌పల్లి నుంచి సభకు తరలివస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, శ్రేణులు

కరీంనగర్‌రూరల్: గోపాల్‌పూర్ నుంచి..

ప్రజా ఆశీర్వాద సభ సైడ్‌లైట్స్

కార్పొరేషన్/కలెక్టరేట్/తెలంగాణ చౌక్, అక్టోబర్ 18: నగరంలోని 60 డివిజన్ల నుంచి యువకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా సభ వేదికకు చేరుకున్నారు.

- వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
- నగరంలోని మంకమ్మతోట, రాంనగర్, సప్తగిరికాలనీ తదితర ప్రాంతాల నుంచి బ్యాండ్ మేళాలు, డప్పుచప్పుళ్లతో సభా స్థలికి చేరుకున్నారు.
- నియోజకవర్గంలోని కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని గ్రామాలు, నగరంలోని 60 డివిజన్ల నుంచి తరలివచ్చిన ప్రజలతో ఉదయం 11 గంటల వరకే సభాప్రాంగణం కిక్కిరిసిపోయింది.
- సభలో ప్రజల కోసం వేసిన కుర్చీలు సరిపోకపోవడంతో అప్పటికప్పుడు మరికొన్ని తీసుకువచ్చారు.
- కళాబృందాలు పాడిన పాటలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.
- కళాకారులు పాడిన పాటలకు పలువురు మహిళలు నృత్యాలు చేశారు.
- కాంగ్రెస్, బీజేపీలను విమర్శిస్తూ పాడిన పాటలకు ఈలలు వేస్తూ, సభికులు తమ మద్దతు తెలిపారు.
- గుర్తుల గుర్తుంచుకో రామక్క అనే పాటకు భవానీ దీక్షలో ఉన్న స్వాములు సైతం నృత్యాలు చేశారు.
- సభకు తరలివచ్చిన వారితో సభాప్రాంగణం నిండిపోగా రోడ్లపై నిల్చొని కేటీఆర్ ప్రసంగం విన్నారు.
- మంత్రి గంగుల ప్రసంగం ప్రారంభంలో యువత జై గంగుల నినాదాలతో హోరెత్తింది.
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ 12.05 నిమిషాలకు సభా వేదిక వద్దకు చేరుకున్నారు.
- మంత్రి కేటీఆర్‌కు ప్రజలు చప్పట్లతో ఘన స్వాగతం పలికారు
- మంత్రి కేటీఆర్‌తో కరచాలనం చేసేందుకు, పూల మొక్కలు అందించేందుకు వేదికపై ఉన్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పోటీ పడ్డారు.
- ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ బీఎన్ రావు వేదికపై మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.
- 12.19 నిమిషాలకు ఉపన్యాసం ప్రారంభించిన మంత్రి కేటీఆర్ అరగంట పాటు బీఆర్ఎస్ పాలనపై ప్రజలకు వివరించారు.
- మంత్రి కేటీఆర్ స్పీచ్‌ను సభకు హాజరైన వారందరూ ఆసక్తిగా విన్నారు.
- మంత్రి కేటీఆర్‌కు జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ విజయతిలకం దిద్దారు.
- బీఆర్ఎస్ నాయకుడు పిట్టల రవీందర్ మంత్రి కేటీఆర్‌కు చేపలు, చేపల బుట్టిని బహూకరించారు.
- మంత్రి కేటీఆర్‌కు డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.
- కొత్తపల్లి మండలం నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో సభకు తరలివచ్చారు.
- కొత్తపల్లి జడ్పీటీసీ కరుణ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువత డప్పు చప్పుళ్లతో సభా వేదికకు తరలివచ్చారు.